సిద్దిపేట పవర్
తెలుగు దినపత్రిక
09.06.2025
మంగళవారం | హైదరాబాద్

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిన్నకోడూర్, జూన్ 9(సిద్దిపేట పవర్)**

మండల పరిధి రామునిపట్ల గ్రామం లోపరిషత్ ఉన్నత పాఠశాలలో 2008 2009 పదో తరగతి బ్యాచ్ చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని జరుపుకున్నారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు కలిసి చదివుకున్న విద్యార్థులు16 సంవత్సరాల తర్వాత ఒక చోట కలుసుకుని ఆ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, ఉమామహేశ్వర్, సంధ్యారాణి, ఉమేష్, రంగరాజేశం,చంద్రం, విద్యార్థులు అనిల్ కుమార్,రాజు, మల్లేశం, రాజు,తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ న్యాయవాది బాబురావు కుటుంబాన్ని పరామర్శించిన ఆస ముత్యం

**దుబ్బాక సిద్దిపేట న్యూస్ జూన్ 9** దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన ఎడ బోయిన బాపూరావు వాళ్ల అమ్మ లక్ష్మి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఆశ ముత్యం దుబ్బాక సీనియర్ అడ్వకేట్ మా ఉద్యమ నేత బాబురావు న్యాయవాది కుటుంబాన్ని పరామర్శించిన ఉద్యమ నాయకుడు ఆస ముత్యం మా అమ్మకు జోహార్లు అర్పించారు వారు కుటుంబాన్నివర్మర్శించి ఎల్లప్పుడూ అమ్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను



# భూ భారతిలో ప్రతీ భూసమస్యకు పరిష్కారం

**చిన్నకోడూర్, జూన్ 9(సిద్ది పేట పవర్):** భూ భారతి చట్టంలో ప్రతీ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తహశీల్దార్ సలీం తెలియజేశారు.మండల పరిధి కస్తూరిపల్లి గ్రామంలో రెవెన్యూ అవగాహన సదస్సు నిర్వహించి. గ్రామస్తుల నుంచి దరఖాస్తులను స్వీకరిం చారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ ఈ నెల 20తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ని ర్వహిస్తామని చెప్పారు. భూ బాధితులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం సదస్సులు లో తాసిల్దార్ కు కాంగ్రెస్ నాయకులు సాల్వలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు, రమేష్ , కే.మధు, కృష్ణ, నరేందర్ మనోజ్, తాసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ షాక్ తో యువకుడు మృతి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 9**

దుబ్బాక ఎస్సై వి. గంగరాజు తెలిపిన వివరాల ప్రకారం బలవంతపూర్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన రాజేశం (42) గ్రామంలో వ్యవసాయంతో పాటు కోళ్ల ఫారం నిర్వహిస్తూ భార్యాపిల్లలతో జీవనం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలో ఆదివారం రాత్రి కోళ్ల ఫారంలోకి కోడి పిల్లలు వస్తాయని ఇంట్లో చెప్పి కోళ్ల ఫారంకు వెళ్లాడు.అక్కడ కోళ్ల ఫారంకు విద్యుత్ సరఫరా అయ్యే విద్యుత్ తీగ మరమ్మత్తుకు సంబంధించి పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద మరమ్మత్తు చేస్తుండగా, ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి రాజేశం అక్కడికక్కడే మృతి చెందాడు.ఎంత రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోయేసరికి సోమవారం ఉదయం కరెంటు షాక్ కొట్టి, రాజేశం మృతి చెందిన విషయాన్ని స్థానికుల ద్వారా తెలుసుకున్న కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి, మృతదేహాన్ని చూసి బోరుమన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి, శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని దుబ్బాక వంద పడకల ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు.మృతుని భార్య మనిషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



**నేటి ప్రజల ఆలోచన ధోరణి వారి సామాజిక నైపుణ్యం చూస్తే సమాజంలో అన్యాయమే జీవిస్తోందని , చట్టం నాయకుల చుట్టం అయిందని తెలుస్తోంది. ప్రజల అసలైన గోడు ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తే ప్రభుత్వ వ్యతిరేకులని .?**
**ప్రతిపక్షం , అధికారపక్షం రెండు మన చెవుల్లో పూలు పెట్టకుండా చూస్తూ.**
**ఏం జరిగిందో ఎలా జరిగిందో పొరపాటు లోపాన్ని వివరించి సవరించడానికి జరగాల్సింది జరిపించడానికి కొత్త ఆలోచనతో కొత్త తరం యువత ముందుకు రావాలి.**




**శ్యాగ బాబు మహారాజ్**
**ధర్మ సమాజ్ పార్టీ**
**సోషల్ మీడియా కన్వీనర్**
**నారాయణరావుపేట మండల్**
**BC, SC, ST & DFC JAC.**

# సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

- **ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ అధినాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**
- **సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.**
- **బిఆర్ఎస్ పాలనలో ముగ్గురు కుటుంబ సభ్యులకు, ఒక దళిత సామాజిక వర్గానికి మంత్రి పదవి.**
- **బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కేవలం మాటలకే పరిమితం.**
- **దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.**
- **జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్.**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 9**



అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ లో సామాజిక న్యాయం పాటిస్తూ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ చేసినందుకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో ముగ్గురు కుటుంబ సభ్యులకు, ఒక దళిత సామాజిక వర్గానికి మంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేశారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు కేవలం మాటలకు మాత్రమే పరిమిత అవుతాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో దళిత వర్గానికి చెందిన నలుగురికి, బీసీ వర్గానికి చెందిన ముగ్గురికి మంత్రి పదవులు ఇవ్వడం చాలా సంతోషించదగ్గ విషయమని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర సందర్భంగా కులాల వారీగా జనాభా ప్రకారం (కిత్నా ఆద్మీ హై ఉత్తున్న రోటీ దినేకా హై) పదులు పంపకం చేస్తామని తెలిపారని నేడు తెలంగాణ రాష్ట్రంలో నిజమైతుందని తెలిపారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ దళిత సామాజిక వర్గానికి, డిప్యూటీ స్పీకర్ లంబాడి సామాజిక వర్గానికి, పిసిసి అధ్యక్ష పదవి బీసీ వర్గానికి ఇలా అన్ని వర్గాలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని తెలిపారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఇది సాధ్యం కాదని ఈ విషయాన్ని దళితులు, బీసీలు గ్రహించాలని తెలిపారు. రానున్న రోజుల్లో దళితులకు, బీసీలకు కాంగ్రెస్ పార్టీ మరింత న్యాయం చేస్తుందని దళితులు, బీసీలు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కూడా వెళ్లి చైర్మన్ ఊషయ్య రాజిరెడ్డి,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎల్లన్న వంశీచందర్ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, యూత్ మండల అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు షేర్ పల్లి స్వామి, ఎర్రోళ్ల స్వప్న బాలరాజు, కూడవెల్లి డైరెక్టర్లు వేల్పుల యాదగిరి ముదిరాజ్, పుదోజి ప్రభాకర్ చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏల్లన్న గారి సురేందర్ రెడ్డి, కూతురి చందు, పల్లె సుధాకర్, కడవెరుగు రవీందర్, ఎల్లనగారి మధుసూదన్ రెడ్డి, దేవర మైపాల్ యాదవ్, కటికె రాజు, జీడిపల్లి రమేష్, కోరంద శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..

- **బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్**
- **ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి పథం..**

**సిద్దిపేట, జూన్ 9:**

ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్తుందని సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్, పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్ అన్నారు. మూడవసారి ప్రధాని అయినా నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్నందుకు గాను సిద్ది పేటలో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సంబరాలు చేపట్టారు. సిద్దిపేట పాత బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి, ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిపాలనలో, దేశ రక్షణ నరేంద్ర మోడీ సమర్థవంతంగా పనిచేస్తున్నారని కొనియాడారు. గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ నిధులు నేరుగా అందుతున్నాయని, పల్లెలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయి అంటే అది కేంద్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న పథకాల వల్లేనన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ స్థాయిలో నాలుగవ స్థానంలో నిలిచింది అంటే దానికి నరేంద్ర మోడీ పరిపాలన దక్షత కారణమన్నారు. 11 సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకున్నందుకు గాను నరేంద్ర మోడీ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఒకటవ పట్టణ అధ్యక్షుడు సంతోష్, నాయకులు జనార్ధన్,ప్రధానకార్యదర్శులు కెమ్మ సారం సంతోష్,పిట్ల నరేష్ ఉపాధ్యక్షులు చెంది సత్తన్న గందే సంతోష్ ,వెంకట్రావు ఎల్లగౌడ్,కొండూరు మహేష్,దేవేందర్ ప్రసాద్,మహేందర్ రావు,ప్రవీణ్ కార్తీక్ శ్రీనివాస్, నరేష్, పవన్ తేజ రెడ్డి పలువురు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా..

- **నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ కమిషనరేట్ లో టాస్క్ ఫోర్స్ వ్యవసాయ శాఖ సమన్వయంతో ప్రత్యేక టీమ్స్ ఏర్పాటు**
- **అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్ష**
- **నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించం**
- **నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తాం**
- **పోలీస్ కమీషనర్ డాక్టర్ బి. అనురాధ,**



**సిద్దిపేట పవర్:**

ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ విత్తనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వారిని అరికట్టడంలో భాగంగా వ్యవసాయశాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

సిద్దిపేట జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుంది. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందిని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు కలిగి ఉన్న రైతులకు అమ్మడానికి ఎవరైనా ప్రయత్నించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.



# ప్రభుత్వ సామాజిక కార్యక్రమాలల్లో చోటు కల్పించాలి

- **ప్రభుత్వ సామాజిక కార్యక్రమాలల్లో చోటు కల్పించాలి**
- **ఏ.బి.సి వర్గీకరణ ప్రకారం విద్యార్థులకు సీట్లు కల్పించాలి**
- **బి.జె.ఆర్ నూతన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేత**

**సిద్దిపేట జూన్09** ప్రభుత్వం తరపున జరిగే అధికారిక కార్యక్రమాలల్లో భాగస్వామ్యం కల్పించాలని. సిద్దిపేట డా బాబు జగ్జీవన్ రామ్ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నుకోబడిన సభ్యులు జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ మరియు షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ అధికారి కవిత ను కలవడం జరిగిందని బి.జె.ఆర్ భవన నూతన అధ్యక్షుడు ఎర్ర మహేందర్, ఉపాధ్యక్షులు దబ్బేట శ్రీనివాస్ తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జిల్లాలో జరిగే ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే సామాజిక కార్యక్రమాల్లో మాకు భాగస్వామ్యం కల్పించాలని. మా కమ్యూనిటీ ప్రజలు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడ్డారని తెలిపారు..అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో మాకు తోడ్పాటు అందించాలని.. మా దళిత విద్యార్థులకు షెడ్యూల్ కులాల వర్గీకరణ జరిగినందున ఏ.బి.సి ల ప్రకారం సీట్లు కేటాయించాలని కోరడం జరిగిందని తెలిపారు..ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, కోశాధికారి నరేష్ కార్యదర్శి బాబు,దళిత సంఘాల నాయకులు అశోక్, లక్ష్మణ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు..




# బడి ఈడు పిల్లలను బడికి పంపియ్యాలి

**సిద్దిపేట పవర్:**

జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు కొమురవెల్లి మండలం ఎంఈఓ బొమ్మగోని రమేష్ నేతృత్వంలో అయినాపూర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగా శ్రీనివాస్ రెడ్డి పాల్గొనగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుడు పిన్నిటి రత్నం తన ఆటపాటలతో పిల్లల తల్లిదండ్రులకు వివరిస్తూ బడి ఈడు పిల్లలను బడికి పంపీయాలని సర్కారు బడులను బలోపేతం చేయాలని మన రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఉచిత బట్టలు ఉచిత పాఠ్య పుస్తకాలు సన్న బియ్యం భోజనం మరియు ఉన్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్య అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా మెరుగైన సౌకర్యాలు ఉత్తమ ఉపాధ్యాయులచే విద్యాబోధన ఉంటుందని ఫీజుల భారం ఉండదని విద్యార్థుల తల్లిదండ్రులకు తన మాట పాటలతో చైతన్య పరిచారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పబ్బోజు రాజ మౌళి,ఎండి సయ్యద్,మెరుగు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# బడి ఈడూ పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్చాలి.

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ 09 జూన్,** దుబ్బాక మండల పరిధిలోని గంభీర్ పూర్ లోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట నిర్వహించారు. బడిబాట కార్యక్రమంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలోని నాణ్యమైన విద్య లభిస్తుందని అన్ని రంగాలలో విద్యార్థులు తీర్చిదిద్దడానికి నిపుణులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలియజేస్తూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్న ఉపాధ్యాయ బృందం బొంబాయి శ్రీనివాస్, మాధావి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



